


## ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) అక్టోబర్ 19, ప్రభాతవార్త:** బట్టలు పిండడానికి వెళ్లి నీటిలో పడి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిన్ననిజాంపేట గ్రామంలో గురువారం జరిగింది. భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శేర్ల కనకవ్వ(49) చిన్ననిజాంపేట గ్రామంలో తమ తల్లి గారి ఇంటి వద్దే బీడిలు చేసుకుంటు జీవించేదన్నారు. గతలంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన చిట్యాల రాజుతో వివాహం జరిగింది. విరికి పిల్లలు ఉన్నారు. భర్త రాజు తమ పిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. కనకవ్వ బీడీలు చేసుకుంటు తమ తల్లి గారి ఇంటి వద్దే ఉండేది, బుధవారం సాయంత్రం బట్టలు పిండడానికి చాకలివాని కుంట వద్దకు వెళ్లడం జరిగిందన్నారు. బట్టలు పిడుతున్న క్రమంలో కుంట నీటిలో పడి మృతి చెందిదన్నారు. మృతిరాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు. శవపరీక్ష నిమ్మితం మృత దేహన్ని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## సిద్దిపేట కేంద్రంగా తెలంగాణ రాజ్య సమితి(టిఆర్ఎస్)

### గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయించిన కేంద్ర ఎన్నికల సంఘం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట కేంద్రంగా మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంది. సిద్దిపేట జిల్లా అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తుపాకుల బాల్‌రంగం తెలంగాణ రాజ్య సమితి పేరిట నూతన పార్టీ కోసం ఎన్నికల సం ఘానికి గత ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్నారు. కాగా గురువారం కేంద్ర ఎన్నికల సంఘం అ పార్టీ గుర్తుగా గ్యాస్ సిలిండర్‌ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సిఎం కెసిఆర్ నేతృత్వంలో 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట పురుడుపోసుకున్న సిద్దిపేటలో తిరిగి తెలంగాణ రాజ్య సమితి పేరుతో కొత్త పార్టీ పురుడుపోసుకోవం చర్చనీయంశంగా మారింది. ప్రస్తుతం బిఅర్ ఎస్ నాయకులుగా కొనసాగుతున్న తుపాకుల బాల్‌రంగం పొన్నాల గ్రామ సర్పంచ్‌గా రెండు పర్యయా లు, మరో మారు టిఅర్ఎస్ నుంచి సిద్దిపేట రూరల్ మండలం జడ్పీటిసిగా సైతం పని చేశారు. సిద్దిపేట ప్రాంతానికి చెందిన బాల్‌రంగం తెలంగాణ రాజ్య సమితిని స్థాపించడం దీనికి కేంద్ర ఎన్నికల సంఘం అమోదం తెపలడంతో సిద్దిపేట ప్రాంతంలో చర్చనీయంశంగా మారింది.


పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

## జిల్లాల్లో వేర్వేరు వాహనాల తనిఖీలు నగదు పట్టివేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గోల్డ్‌న్ బేకిరి సమీపంలో పోలీసుల తనిఖీలో గురువారం రూ.7 లక్షల 40 వేలు పట్టుబడ్డాయి. వన్ టౌన్ సీఐ కృష్ణరెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సీపీ శ్వేత అదేశాల మేరకు పట్టణంలో వివిధ ప్రాంతాలలో ప్రతి నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో గల గోల్డ్‌న్ బేకిరి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పట్టణానికి చెందిన మేకల చంద్రారెడ్డి ఎలాంటి అధారాలు లేకుండా రూ.7 లక్షల 40 వేలు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకొని ప్లైయింగ్ స్క్వాడ్ సిబ్బందకి అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో మద్యం, డబ్బుల రవాణాను అరికట్టడానికి చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా సరే 50 వేలకు మించి డబ్బులు ఎక్కువగా తీసుకెళ్లే వారు సంబంధిత నగదు అధారాలను చూపించాల్సి ఉంటుందన్నారు. అలాగే బుధవారం రాత్రి హైదారాబాద్ రోడ్డులో విమార్టు సమీప ంలో తనిఖీలు నిర్వహిస్తుండగా పుల్లూరి ప్రభాకర్ వద్ద రూ. 2 లక్షల 70 వేలు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

### స్టీల్ టిఫిన్ బాక్స్‌లు..62 వేల నగదు స్వాధీనం


స్టీల్ టిఫిన్ బాక్స్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**తొగుట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ శివారులో ఎస్ఐ శివలింగం, ఎఫ్ఎస్‌టి టీం ఇంచార్జి చందన, ఎంపిఓ, పోలీసు సిబ్బందిలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాయపోల్ మండలం చిన్నమాసన్‌పల్లికి చెఉందిన అవుల దుర్గారెడ్డి ఎలాంటి అధారాలు లేకుండా 195 స్టీల్ టిఫిన్ బాక్సులు తీసుకెళ్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తొగుట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన జంగిటి నర్సింలె ఎలాంటి అధారాలు లేకుండ తీసుకెళ్తున్న సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివలింగం మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సీపీ శ్వేత అదేశాల మేరకు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా సరే డబ్బులు తీసుకెళ్లే సమయంలో సరైన అధారాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధారాలు వెంట లేని తర్వాత సరైన అధారాలు చూపించి డబ్బులు తిరిగి తీసుకోవచ్చునని తెలిపారు.

### టేక్మాల్ మండలంలో..


వాహనాల తనిఖీలో పట్టుబడిన నగదు

**టేక్మాల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి చెక్ పోస్టు వద్ద గురువారం ఆటోను తనిఖీ చేస్తుండగా వ్యక్తి వద్ద లక్ష ఇరవై ఏడు వేల రూపాయలు బ్యాక్‌లో తీసుకు వెళ్తుతుండగా టేక్మాల్ ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ 50 వేలకు మించి డబ్బును తరలించిన వాటికి సంబంధించిన వివరాలను చూపాలన్నారు. ఆటోలో తరలిస్తున్న విప్పలా నాగభూషణం అనే వ్యక్తి లక్ష ఇరవై ఏడు వేల రూపాయలు బ్యాక్‌లో పెట్టుకొని ఎపి29టివి 5319 గల ఆటోలో ఎక్కి ప్రయాణిస్తున్నాడు. బొడ్మట్‌పల్లి వద్ద చేసిన తనిఖీలో పట్టుబడ్డాయన్నారు. తరలిస్తున్న డబ్బును స్వాధీనం చేసుకోని సీజ్ చేశామన్నారు. ఇందులో అల్లాదుర్గం ప్రవీన్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సంగయ్య, సిబ్బంది ఉన్నారు.

### అల్లాదుర్గంలో..

**అల్లాదుర్గం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అల్లాదుర్గం పోలీ సులు వాహనాల తనిఖీలను ముమ్మరంగా సాగుతున్నారు. మం డల కేంద్రమైన అల్లాదుర్గం బ్రిడ్జి వద్ద గురువారం నాడు పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా కారులో ఉన్న 80వేల రూపా యల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపా రు. ఈ నగదునున భూమి రిజిస్ట్రేషన్ కొరకు తీసుకెళ్తున్నట్లు వాహనదారులు తెలిపారు. నగదుకు సంబంధించిన పత్రాలను సమర్పించిన యెడల వాటిని కోర్టుకు పంపించి ఎన్నికల అధికా రులకు అప్పగిస్తామని ఎస్ఐ తెలిపారు.


అల్లాదుర్గం వాహనాల తనిఖీలో నగదు పట్టివేత

# పటాన్‌చెరులో హీటెక్కిన రాజకీయం

**బీఆర్ఎస్ వర్సెస్ బీఆర్ఎస్ అసమ్మతి నేత**
**పాదయాత్రతో మరింత హీటెకిస్తున్న నీలం**
**ఈ నెల 27న కాంగ్రెస్‌లోకి నీలం మధు?**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్19 ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది నియోజకవర్గాల్లో అన్నింటి కంటే ఎక్కువగా సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయం రోజు రోజుకు హీటెక్కుతుంది. పటాన్‌చెరు ప్రస్తుత ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాట్రిక్ దిశగా కృషి చేస్తూ నిత్యం ప్రజల్లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించేంత వరకు ఈ సారి పటాన్‌చెరు నియోజకవర్గం టికెట్ తనకు లభిస్తుందంటూ నీలం మధు గత కొంత కాలంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. కానీ అధినేత ప్రస్తుత ఎమ్మెల్యే వైపే మొగ్గు చూపడంతో బీఫాం ఇచ్చేంత వరకు కేటీఆర్ అండదండలతో టికెట్ తనకే లభిస్తుందనే ధీమాను నీలం మధు వ్యక్తం చేశారు. కానీ గూడెం మహిపాల్‌రెడ్డికి బీఫాం కేటాయించడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచి నీలం మధు ముదిరాజ్ పార్టీకి రాజీనామా చేసి అధిష్టానంపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఒక ముదిరాజ్‌కు టికెట్ కేటాయించకుండా అన్యాయం చేసిందని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటికీ ఎలాంటి మార్పు జరగకపోవడంతో తాను కూడా పోటీలో ఉండేది స్పష్టం చేస్తూ పటాన్‌చెరు నియోజకవర్గంలో మరింత చర్చనీయాంశంగా మారారు.




**మీ కొడుకునై మీ గుమ్మానికి వచ్చా.. ఆశీర్వదించండి**

బీఆర్ఎస్ పార్టీ తనకు అన్యాయం చేసిందని పటాన్‌యెరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసేందుకు ఎంతో సంకల్పంతో మీ ముందుకు మీ కొడుకునై మీ గుమ్మానికి వచ్చా.. నన్ను ఆశీర్వదించండి అంటూ ఈ నెల 16వ తేదీ నుంచి ఇంటింటికీ పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా 16న గుమ్మడిదల నుంచి ప్రారంభించిన పాదయాత్ర నాలుగు రోజులుగా గుమ్మడిదల మండలంలోని 13 గ్రామాల్లో ఇంటింటికీ నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ అసమ్మతి నేతలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్తూ తనకు అవకాశం కల్పిస్తే చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ ఆశీర్వదించాలని కోరారు. ఆయా గ్రామాల్లో మహిళలు, వృద్ధులు మంగళ హారతులతో నీలం మధుకు స్వాగతం పలుకుతూ తమ ఆశీర్వాదాలను అందజేశారు. పాదయాత్రలో అడుగడుగునా తనను ఆదరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తాను పటాన్‌చెరు అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు ప్రకటిస్తూ నియోజకవర్గంలో నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్ని మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. దీంతో రోజు రోజుకూ బీఆర్ఎస్ అసమ్మతి నేతలను కలుపుకుంటూ నీలం మధు నిర్వహిస్తున్న కార్యక్రమాలు పటాన్‌చెరులో పలు రాజకీయ చర్చలకు దారి తీస్తుంది. అయితే ఇప్పటికి రెండు సార్లు పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలుపొంది హాట్రిక్ కోసం కృషి చేస్తున్న మహిపాల్‌రెడ్డి అంతే స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ తనకు అవకాశం ఇస్తే ప్రజలకు కల్పించే సౌకర్యాల పేరుతో నవరత్నాలను ప్రకటిస్తున్నారు. ఇంతకాలం అధికారంలో ఉండి ఆ నవరత్నాలు ఎందుకు ఇవ్వలేదంటూ నీలం మధు అదే స్థాయిలో విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం నడుస్తుంటే అందుకు భిన్నంగా పటాన్‌చెరులో బీఆర్ఎస్ వర్సెస్ బీఆర్ఎస్ అసమ్మతి నేతల మాటల యుద్ధం కొనసాగుతుంది.

**ఈ నెల 27న కాంగ్రెస్‌లోకి నీలం మధు?...**

బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడిన నీలం మధు ముదిరాజ్ ఈ సారి ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీలో ఉంటానని, వెనక్కి తగ్గేదే లేదంటూ నియోజకవర్గం వ్యాప్తంగా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని నీలం మధు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు, లేదా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటారా అని సందేహాలు తలెత్తుతున్నాయి. బీజేపీ, బీఎస్పీ, కాంగ్రెస్‌లలో ఏదో ఒక పార్టీ నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు పలు వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన రోజే ఏ పార్టీలో చేరేది ప్రకటిస్తారని ఆశించినప్పటికీ ఆయన మౌనంగానే పాదయాత్రను ప్రారంభించారు. ముందునుంచి ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలని ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా తన ప్రయత్నాలు చేసి అడ్డంకులను తొలగించుకొని ఈ నెల 27న కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిస్తే పటాన్‌చెరు రాజకీయం మరింత రసవత్తరంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# వంద శాతం ఓటింగ్ లక్ష్యం : కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, అక్టోబర్19 ప్రభాతవార్త:** వంద శాతం ఓటింగ్ లక్ష్యంతో అధికారులు పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం సాధారణ ఎన్నికల్లో భాగంగా మెదక్ నియోజకవర్గంలోని మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామం, మెదక్ పట్టణంలోని దాయరలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ వంద శాతం ఓటింగ్ లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. అధికారులందరూ ప్రజలను ఓటు చైతన్యవంతులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించాలని, ప్రలోభాలకు లోను కాకూడదని, ఓటు బ్రహ్మాస్త్రం అని, దేశాన్ని ప్రభావితం చేసే శక్తి అని, దేశంలోని ప్రజలందరికీ ఓటు విలువ సమానంగా ఉంటుందని, ఓటును దుర్వినియోగం చేయకూడదన్నారు. ఓటింగ్‌లో గతంలో 3వ స్థానంలో ఉన్న జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర ఓటరు అసిస్టెంట్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని, ఏదైనా సందేహం ఉంటే ఓటరు అసిస్టెంట్ బూత్‌లో చెక్ చేసుకోవచ్చున్నారు. నవంబర్ 10 నుంచి 25 వరకు ఓటరు గుర్తింపు స్లిప్‌లు అందజేస్తామని తెలిపారు. ఓటింగ్ రహస్య పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఓటరు చైతన్య రథం ద్వారా ప్రచారం చేస్తున్నామని, నేను కచ్చితంగా ఓటు వేస్తా అనే నినాదంతో ప్రజలందరూ ఓటింగ్‌లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

కళాకారులు ఆటపాటలతో ప్రజలకు చైత న్యం కలిగించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చచేసుకోవాలని పులుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఏదైనా ఫిర్యాదులు ఉంటే సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, కంట్రోల్ రూమ్ లోట్‌ఫ్రీ నెంబర్ 1950కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో పీడీ మెప్మా ఇందిరా, ఆర్డీవో అంబరాస్ రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు ఆటపాటలతో అలరించారు. ప్రజలు ధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

## దేవుడి భూములపై రాజకీయాలు చేయడం తగదు

### మాజీ ఎమ్మెల్యేకు మున్సిపల్ చైర్మన్ హితవు

**అమీన్‌పూర్, అక్టోబర్19 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర నాయకులు, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ అమీన్‌పూర్ బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం నందీశ్వర్ గౌడ్ స్థాయికి తగదని, గజం భూమి కబ్జా చేసినటుట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఘాటుగా హెచ్చరించారు. గురువారం ఉదయం బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరు పొందదిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్, స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డిల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామని, దేవాలయానికి సంబంధించిన భూములు అన్నింటిని సర్వే చేయించి ప్రహారీ గోడ నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు అన్ని కుల సంఘాల విజ్ఞప్తి మేరకు గుట్టపైన స్థలాలు కేటాయించి ఫంక్షన్ హాళ్లు నిర్మించే గురుతర బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వస్తున్నాయని ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ నిరాధార ఆరోప ణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడటం సిగ్గచేటన్నారు. దేవుడి భూములపై రాజకీయాలు చేయడం ఎవరికి సరికాద న్నారు. ప్రజల అభిమానాన్ని పొందాలంటే ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగిస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పనిచేస్తుంది

**పార్టీకి ద్రోహం చేసేవారిపై చర్యలు తప్పవు**
**ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణ శివారులోని శోభ గార్డెన్‌లో నిర్వహించిన మున్సిపల్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కన్న తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేయవద్దని, సిఎం కెసిఆర్ గజ్వేల్ నుండి ప్రాతినిథ్యం వహించడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. మూడోసారి కెసిఆర్ సిఎంగా పదవి చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ నుండి కెసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తే దేశంలోనే గజ్వేల్‌కు మంచి గుర్తింపు వస్తుందన్నారు. కొందరు పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగించేలా చూస్తున్నారని, అలాంటి వారిపై నిఘా పెట్టడం జరిగిందని, పార్టీలో కోవర్టులుగా పనిచేయడం మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. పార్టీకి నష్టం కలిగించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే రైతుబీమా, రైతుబంధు, ఉచిత విద్యుత్, కెసిఆర్ కిట్, దళితబంధు, బిసిబంధు, మైనార్టీ బంధు, ధరణి పోర్టల్ లాంటి పథకాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని, ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కష్టపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, రజితగౌడ్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి కిషన్‌రెడ్డి, శీర్ల శ్యామల మల్లేశ్‌యాదవ్, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అత్తెల్లి శ్రీనివాస్‌గుప్త, బొగ్గుల చందు, కూరాకుల శ్రీనివాస్, పంబాల అర్చన శివకుమార్, గుంటుకు శిరీష రాజు, గంగిశెట్టి చందన రవి, రహీం, కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, ఉమర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, రమేష్‌గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**బిఆర్ఎస్ పార్టీపై కార్యకర్తల నారాజు**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ విషయంలో నారాజయ్యారు. గురువారం పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి కార్యకర్తల సమావేశంలో సాక్షాత్తు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌ల ముందు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన స్థానం కల్పించలేదని, సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అందడంలేదని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్న తమకు ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యకర్తలను పట్టించుకోవడంలేదని, ఎన్నికల ముందు కార్యకర్తలను పిలిచి సమావేశం ఏర్పాటు చేయడంపై కార్యకర్తలంతా నారాజయ్యారు. దీంతో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివా స్‌లు కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఇకనుండి కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని, కార్యకర్తలు ఎవరూ నారాజు కాకుండా చూసుకునే బాధ్యత మాదేనని, వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

## వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శివాలయం సమీపంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఓం శ్రీ అసోసియేషన్ అధ్వర్యంలో 33వ వార్షికోత్సం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత నవరాత్రోత్సలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారికి లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అసోసియేషన్ సభ్యులు కుందారం శ్రీనివాస్, చింత శ్రీనివాస్, వకులభరణం అశోక్‌కుమార్, సిద్దుల వరప్రసాద్, నాయకం కరుణాకర్, నాగేందర్, శ్రీనివాస్, సిద్దుల శ్రీనివాస్, నారోజు వెంకటచారి, గట్టయ్య, బైరయ్య, యాదయ్య, వడ్డెపలి సూర్యనారాయణ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బట్టేబాజ్ మాటలకు మోసపోవద్దు

**మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు**

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఓట్ల కోసం ఫీట్లు చేస్తూ బట్టబాజి మాటలతో జనాన్ని మోసం చేసే నాయకురాలు 10 ఏళ్ల కాలంలో నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు ప్రశ్నించారు. గురువారం మండల పరిధిలోని పొడ్చన్‌పల్లిలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా రోహిత్ రావు గ్రామంలోని పురవీధుల గుండా నాయకులతో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ సేవకుడిగా ప్రజల సేవ చేసేందుకు రాజకీయంలోకి వచ్చానని, అవకాశం కల్పించి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా మెదక్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో ఉన్న కార్యాలయాలను తరలించడంతో పాటు వన్యప్రాణులను సైతం సిద్దిపేటకు తన్నుకుపోయినా ఎమ్మెల్యేకు పట్టలేదని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై వివరించారు. కుటుంబ పాలనను తెరదించాలని సూచించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, నాయకులు శ్రీకాంత్‌అప్ప, పట్లోళ్ల వరుణ్‌రెడ్డి, మాజీ ఏడుపా యల చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పంతులు భూమయ్య, శ్రీకాం త్‌రెడ్డి, రాము, ఆకుల శ్రీనివాస్, ఖాజ, సంతోష్‌రెడ్డి, యాదయ్య, ప్రతాప్‌రెడ్డి, నిలాక్షప్ప, రాజశేఖర్, ఖలీం, మోహన్, షహీద్ పాషా, నర్సింలు, భరత్‌రెడ్డి, నరేం దర్‌గౌడ్, సత్యాగౌడ్, బాగారెడ్డి, మెగ్య నాయక్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు



కండువా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న గాలి అనిల్ కుమార్

# ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

### మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్

**వెల్దుర్తి, అక్టోబర్19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు మాసాయిపేట మండలంలోని రామాంతాపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దర్గాను సందర్శించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం లింగారెడ్డిపల్లి గ్రామంలలో గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను అందజేస్తూ వాటిటి గురించి వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళలకు రూ.2,500, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు రూ.15 అందజేత, యువతకు ఉద్యోగాలు, లోన్‌లు ఇస్తామన్నారు. ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతిని ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సజాత సత్యం, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, హత్నూరా కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్త, నాయకులు గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచి కిషన్, సంజీవరెడ్డి, చంద్రం, మహేందర్‌గౌడ్, వెంకటేష్, సత్తయ్య, రాములు, ఎస్‌యూఐ అధ్యక్షులు వినోద్, యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో గల శ్రీ సీతారామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారికి గురువారం క్షత్రియ రామజోగి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ క్షత్రియ రామజోగి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటేశం, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రభాకర్, రామలక్ష్మి, దుర్గామాత భక్తబృందం సభ్యులు వడ్డేపల్లి ప్రసాద్, మల్లమైన లింగం, మధుసూదన్‌రెడ్డి, కైలాసం, స్వామి, రాము తదితరులు ఉన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎండివో ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## లలితా త్రిపురా సుందరి దేవిగా అమ్మవారు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** దసర శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 5వ రోజైన గురువారం నాడు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. కొర్విపల్లిలో వెలసిన అమ్మవారిని లలితా త్రిపుర సుందరిగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వైస్ ఎంపీపీ



బిఆర్ఎస్‌లో చేరిన వైస్ ఎంపీపీ సత్యంగౌడ్

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ ఎంపిపి సత్యంగౌడ్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందు నుంచి ఉన్నవారిని కాదని తరువాత వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అలాగే గజగట్లపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు భాగ్యనగరంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.

## లోపించిన పారిశుద్ధ్యం .. స్పందించని అధికారులు



ధర్పల్లిలో మురికి కాల్వ పక్కన ఉన్న చెత్తను తొలగించకుండా ఉంచిన దృశ్యం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** జిల్లా స్థాయి అధికారులు గ్రామాలలో పారిశుద్యం లోపించకుండా చూడాలని మండల ,గ్రామ స్థాయి అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికి వారు పెడచెవిన పెడుతున్నారు. పారిశుద్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆ గ్రామ ప్రజలకు శాపంగా మారింది. చిన్నశంకరంపేట మండలం దర్పల్లి గ్రామంలోని 1,2 వార్డులలో పారిశుద్య కార్మికులు మురికి కాల్వలను శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి సాయిబాబకు వార్డు సభ్యుడు ప్రవీణ్ పలుమార్లు ఆయన దృష్టికి తిసుకెళ్లి, లికిత పూర్వకంగా కూడ ఫిర్యాదు చేశాడు. ఆయన స్పందించకపోవడంతో మండల ఎంపీడీవోకు , డీపీవోకు ఫిర్యాదు చేయగా మురికి కాలువలోని చెత్తను తీసి పక్కన వేసి తొలగించకుండా వెళ్లిపోయారు. కొద్దిమేర తొలగించిన చెత్త కూడ పందుల వల్ల మళ్లి మురికి కాల్వలోకే చేరుతుందని, చెత్తను ఎందుకు తోలగించలేదని గ్రామ స్థాయి అధికారులను ప్రశ్నించినప్పటికి చెత్తను మాత్రం అక్కడి నుండి తొలగించలేదు. డీపీవోకు ఫోన్ ద్వారా సమస్యను తెలిపినప్పటికి అక్కడి నుండి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్కంధ మాతగా దర్గమ్మ దర్శనం

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత 5వ రోజైన గురువారం స్కంధ మాతగా (మహాలక్ష్మి) అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దైవదర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేస్తున్న సర్పంచ్

## నవాబుపేటలో క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ మల్లేశం

**హత్నూర అక్టోబరు 19, ప్రభాతవార్త:** యవకులకు చదువులతో పాటు, క్రీడలఎంతో ముఖ్యమని నవాబుపేట సర్పంచ్ వెంకటాపురం అన్నారు. గురువారం హత్నూర మండలం నవాబుపేట గ్రామంలో నిర్వహిస్తున్న నవాబుపేట ప్రిమియర్‌లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈటోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడకారులకు డ్రెస్‌లు, క్రీడసామాగ్రిని పంపిణి చేశారు. గ్రామానికి సంబందించిన ఐదు టీమ్‌లు పాల్గొంటున్నాయి. కార్యాక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ రంగంపేట రాంచెందర్, వార్డు సభ్యులు, గ్రామనాయకులు హరిబాబు, జనార్ధన్, మల్లేశం, యెల్లయ్య, మహేష్, ఆర్. నర్సింలు, ఎర్కలి శంకర్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని

### జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 19, ప్రభాతవార్త:** జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకనేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మిని సమావేశం మందిరంలో ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా స్వీప్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రభుత్వశాఖలు, ప్రభుత్వేతర సంస్థలు అన్ని పర్శిమలలో ఓటర్ అవేర్నెస్ ఫోరాలను ఏర్పాటు చేయాలన్నారు

### అవగాహనతో విధులు నిర్వహించాలి

ఎన్నికల విధులను పూర్తి అవగాహనతో నిర్వర్తించినప్పుడే ఏలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందింరంలో నియోజకవర్గంస్థాయి మాస్టర్స్‌కు శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై త్వరగా అవగాహన చేసుకోవాలన్నారు.

### అన్ని టీమ్ సంసద్ధతతో పనిచేయాలి

ఎన్నికల నిర్వాహణకుగాను జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని టీములు పూర్తి సంసద్ధతతో సిద్దంకావాలని జిల్లా ఎన్నికల అధికారి, మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం నోడల్ అధికారులతో ఆయా ఎన్నికల పనుల పురోగతి, సంసిద్ధతపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వివిద ప్రభుత్వశాకల అధికారులు పాల్గోన్నారు.

## వినియోగదారునికి, బ్యాంకు మేనేజర్ మద్య ఫైటింగ్

### దౌల్తాబాద్ ఎపిజివిబి బ్యాంకులో ఘటన



వాగ్వివాదం చేస్తున్న చిరిగిన కృష్ణ

**హత్నూర అక్టోబరు 19, ప్రభాతవార్త:** బ్యాంకు పనినిమిత్తం వచ్చిన వినియోగదారునికి, బ్యాంకు మేనేజర్‌కు మద్య వాగ్వివాదం జరిగి, ఇద్దరు బాహబాహికి దిగిని సంఘటన గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్‌లో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, బాదితుని కథనం ప్రకారం మండలంలోని కోన్యాల గ్రామానికి చెందిన కృష్ణ దౌల్తాబాద్‌లోని గ్రామీణ వికాస్ బ్యాంకులో తీసుకున్న గోల్డ్ రుణం, అప్పు తీర్చుడానికి బ్యాంకుకు వెళ్ళాడు. తాను తీసుకున్న రుణం అసలు మరియు వడ్డీ మొత్తంఎంత అయిందో చెప్పాలని కృష్ణ బ్యాంకు మనేజర్ సంతోష్‌కుమార్‌ను కోరాడు. సమాదానం చెప్పకుండా నిర్లక్ష్యంగా సమాదానం ఇస్తూ కించపరిచేలా వ్యాఖ్యాలు చేశాడని కృష్ణ తెలిపాడు. కృష్ణకు మేనేజర్‌కు మద్య మాటమాట పెరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వచ్చింది. ఈవాగ్వివాదంలో మేనేజర్ తనపై దాడిచేశాడని దీనితో తన చొక్కా చినిగిపోయిందని కృష్ణ తెలిపాడు. తన భార్యపట్ట మేనేజర్ అనుచిత వ్యాఖ్యాలు చేశాడని కృష్ణ వాపోయాడు. ఇద్దరి మద్య ఘర్షణలో కార్యలయంలోని గ్లాసులు కొంత ద్వంసం అయ్యాయని స్థానికులు తెలిపారు. ఈవిషయమై ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ సంతోష్‌కుమార్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అయన స్పందించలేదు. ఈవిషయమై హత్నూర ఎస్.ఐ.సుభాష్ మాట్లాడుతూ తమకు ఏలాంటి పిర్యాదు అందలేదని అన్నారు.

## వాహనాల తనిఖీ-పట్టుబడ్డ 23.30లక్షలు



వాహనాల తనిఖీల్లో దొరికిన డబ్బులను లెక్కిస్తున్న పోలీసులు

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో గురువారం సాయంత్రం పోలీసు ఠాణా ముందు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం అయింది. జహీరాబాద్ పట్టణం మీదుగా బీడీలను తరలిస్తున్న వాహనంలో తరలిస్తున్న 27లక్షల 30వేల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ నూపథ్యంలో పోలీసులు రోజు వారి వాహనాలను తనికీ నిర్వహిస్తూ వస్తున్నారు. వాణి బీడీ, నవశక్తి బీడికి సంబంధించిన వాహానంలో ఎలాంటి రశీదుల లేకుండా డబ్బును తరలిస్తుండంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు కామారెడ్డికి చెందిన వాణి బీడీ నవశక్తి బీడి యజమాన్యులైన గంగాధర్, బాలకిషన్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. జహీరాబాద్ ప్రాంతంలో బీడీలు అమ్మగా వచ్చిన కలెక్షన్‌గా బాధితులు పోలీసులకు తెలిపినట్లు తెలుస్తోంది. పట్టుబడిన నగదును పోలీసులు కలెక్టరేటన ఎన్నికల కార్యాలయానికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## శ్రీ మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ విద్యాసరస్వతి అమ్మవారు

**వర్గల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు గురువారం శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, అలంకరణ, ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



మాట్లాడుతున్న రూ ఎడ్యుకేషన్ చైర్మన్ రమేష్ పక్తానీ

## ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా

### రూ ఎడ్యూకేషన్ చైర్మన్ రమేష్ పక్తానీ

**పటాన్‌చెరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా ఎంతో అవసరం అని గీతం అతిధి ఉపన్యాసంలో రూ ఎడ్యుకేషన్ చైర్మన్ రమేష్ పక్తానీ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం పొంది ఆరోగ్యంగా జీవించేందుకు స్వచ్ఛమైన యోగా జీవనం గడపడం మంచిదన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ ఆధ్వర్యంలో యోగ ద్వారా మానసిక ఆరోగ్యం అనే అంశంపై అతిధి ఉపన్యాసం చేశారు. ఆరోగ్యాన్ని సాధించడానికి ఒకరి ఉద్దేశం, చర్యలు, బావోద్వేగాలు మరియు ఆలోచనలను శుద్ధి చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మానవ శరీరాన్ని ఇంజనీరింగ్ చేయడం గురించి మాట్లాడుతూ ఇది 140 సంవత్సరాల సౌకర్యవంతమైన జీవితకాలం కోసం రూపొందించబడిందన్నారు. అయితే సగటు వయస్సు 70 సంవత్సరాలు మాత్రమే అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి హెచ్చరించారు. పేలవమైన నీటి నాణ్యత, కలుషితమైన గాలి మరియు నిశ్చల జీవనశైలి ద్వారా శారీరాన్ని దుర్వినియోగం చేయడం క్రమంగా శారీరక మరియు మానసీక ఆరోగ్య సమస్యలకు దారి తిస్తుందన్నారు. ఎప్పుడు ఎలా మట్లాడాలో ఎప్పుడు మౌనంగా ఉండాలో తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మౌనం యొక్క శక్తిని ప్రస్తావిస్తూ ఇతరులను సానుకూలంగా ప్రభావితం చేయడానికి ప్రసంగాన్ని ఒక వనరులగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యం యొక్క మూడవ అంశం భావోద్వేగాల శుద్ధి, దినిని భశ శుద్ధి అని కూడ పిలుస్తారన్నారు. భావోద్వేగాలు చర్యలను ఎలా ప్రభావితం చేస్తాయో వివరిస్తాడు. కోపాన్ని నియంత్రించడం, క్షమాపనను అంగీకరించడం, మరియు విధ్వంసక ప్రవర్తనకు దారితీసే అనియంత్రిక భావోద్వేగాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం అని, అదే సమయంలో సానుకూల మనస్తత్వాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సమస్యలను సానుకూలంగా రూపొందించుకోవాలని, వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని అవకాశాలపై దృష్టి సారించాలని ప్రతికూల పరిస్థితులలో కూడ సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని రమేష్ పాక్తాని సూచించారు. పోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ దుర్గేష్ నందాని, ఆరోగ్యం మరియు మానసీక ఆరోగ్యంపై విలువైన అవగాహనను అందించినందుకు రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉండాలి

### -పోలీసు అధికారులకు ఎస్పీ రూపేష్ సూచన



మంత్లీ క్రైమ్, ఎలక్షన్ మీటింగ్‌లో పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ రూపేష్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని పోలీసు అధికారులు, సిబ్బంది రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోలీసు కార్యాలయంలో మంత్లీ క్రైమ్ రివ్యూ, ఎలక్షన్‌లను పురష్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తూచా పత్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. విధి నిర్వాహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ బూత్‌ను ఎస్‌హెచ్‌ఓలు స్వయంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకొవాలని, ఎన్నికల రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి మధ్యం, నగదు సరఫరా కాకుండా అడ్డుకోవాలని ఆదేశించారు. ఆయా పోలీసు ఠాణాల్లో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రైవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అశోక్, రాములు నాయకన, పోలీసు అధికారులు కళ్యాణి, రమేష్‌కుమార్, రఘు, వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, బాలాజీ, బి రమేష్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయాన్ని గురువారం ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సుభాష్‌రెడ్డి దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## కొత్తపల్లిలో ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

### -విజేతలుగా పాపన్నపేట, కొండాపూర్



కబడ్డీ విజేతలకు బహుమతుల అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లిలో చెవుల బిక్షపతి, అఫ్జల్, యాదగిరిల జ్ఞాపకార్థం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు క్రీడా పోటీల్లో 52 జట్లు తలపడగా మొదటి స్థానంలో పాపన్నపేట, ద్వితీయ బహుమతిని కొండాపూర్ , తృతీయ స్థానంలో కొడుపాక జట్లు నిలిచాయి. గురువారం సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకల్లో విజేత జట్టులకు బహుమతులు అందచేశారు. మూడు రోజుల పాటు కొనసాగిన క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు, చూపరులకు అన్నదాన సౌకర్యం సర్పంచ్ జగన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గడ్డం రాజు, సోమశేఖర్, వెంకటేశం, కురుమ యాదగిరి, దుర్గాదాస్, మనోహర్, రాము, నారాగౌడ్, నహిముద్దీన్, పిఈటీలు రమేష్, రవి, రాజు, కుమార్ , సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### దుర్గామాతకు బిజెపి నాయకుల పూజలు

**నర్సాపూర్, అక్టోబర్ 19.ప్రభాతవార్త:** దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల పరిదిలోని రుస్తుంపేట గ్రామంలో గల ఆత్మానందాశ్రమంలో ఆత్మానందాశ్రమ ఫీఠాధిపతి శ్రీ రాజయోగి వెంకటస్వామి మహారాజ్ ఆశిస్సులతో భవాని మాతా దీక్షా స్వాముల అధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గామాత ను గురువారం నర్సాపూర్ బిజెపి నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రజలతో మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్

## సమస్యల పరిష్కారానికి నాది పూచి..

### నీలం మధు ముదిరాజ్.,

**పటాన్‌చెరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

మినీ ఇండియాగా చెప్పుకునే పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎటూ చూసినా సమస్యలు తిష్ట వేశాయని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. మీ కొడుకు.... మీ గుమ్మం పాదయాత్ర ప్రారంభానికి ముందు బొంతపల్లిలోని ప్రసిద్ద క్షేత్రమైన వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు వెళ్లి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీలం మధును ఆప్యాయంగా ఆహ్వానించి తమన సమస్యలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతూ తాను అండగా ఉంటానని భరోసానిస్తున్నారు. తాను గెలువగానే సమస్యలను పరిష్క రిస్తానని హామి ఇస్తున్నాఉ. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లోనే అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసముండే పటన్‌చెరు నియోజకవర్గం సమస్యలకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. నియోకవర్గంలో ఏ వాడలో చూసినా, ఏ గ్రామంలో చూసిన సమస్యలు తిష్టవేసి స్వాగతం పలుకున్నాయన్నారు. గత పది సంవత్సరాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి నిర్వహించామని గొప్పలు చెబుతున్న నాయకులకు ప్రజల సమస్యలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. గ్రామంలో ఏ వాడకెళ్లినా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు దర్శనమిస్తున్నాయని ఆరోపణలు గుప్పించారు. ఇదేనా ఇన్ని ఎండ్లలో చేసిన అభివృద్ధి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం మన ఆత్మగౌరవమే ఎజెండాగా నేను ప్రజల్లోకి పాదయాత్రగా వచ్చానని వివరించారు. ఎవరూ ఆదైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి భరోసాగా ఉంటానని అన్నారు. పాయాత్ర ద్వారా ప్రజలతో మమేకమయ్యే అవకాశంతో పాటు వారి సమస్యలను, వారి బాధలను కళ్లారా చూస్తున్నానన్నారు. ఈ బాదలు తీరాలంటే మీ ఇట్లో బిడ్డ ఎమ్మెల్యే గా గెలుపొందాలన్నారు. ప్రజల కష్టాల్లో అండగా ఉంటూ అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాకోక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి మీకు సేవ చేసుకోవడంతో పాటు ప్రజలందరికి సమస్యల నుంచి విముక్తి కల్పిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ-పట్టుబడ్డ లక్షలు

**రామచంద్రాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇక్రిసాట్ టోల్‌గేట్, రామచంద్రాపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల తనఖీ ముమ్మరంగా సాగుతోంది. గురువారం ఆయా చెక్ పోస్టుల వద్దకు వచ్చిన వాహనాలను తనిఖీ చేయగా 3లక్షల 43వేల 5వందల రూపాయలను ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తుండటంతో పోలీసులు జప్తు చేశారు.

## నర్సాపూర్‌లో74 లక్షల నగదు పట్టివేత




నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ధృవపత్రాలు లేని వాహనంలో తీసుకెళ్తున్న 74 లక్షల రూపాయిల నోట్ల కట్టలను చూయిస్తున్న సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ తదితరులు

**నర్సాపూర్, అక్టోబర్ 19.ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో పోలీసులు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న 74 లక్షల రూపాయిల నగదును తీసుకెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేసి అట్టి 74 లక్షల నగదును నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్ అధ్వర్యంలో ఎస్ఐ శివకుమార్ నేతృత్వంలో పోలీసులు నిఘావేసి పట్టివేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే... నర్సాపూర్ హైద్రాబాద్ ప్రదాన రోడ్డులోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయం వద్ద పోలీసులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం 11 గంటలకు ఈ చెక్ పోస్ట్ వద్ద హైద్రాబాద్ నుండి ఏటిఎం లో డిపాజిట్ చేసే సిఎంఎస్ వాహనంలో సుమారు 74 లక్షల రూపాయిలను తీసుకెళ్తున్న టాటా యోధా వాహనాన్ని తనిఖీ చేస్తుండగా అందులో 74 లక్షల రూపాయిల నోట్ల కట్టలను పోలీసులు గుర్తించారు. కాగా ఈ వాహనంలో పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్తున్న వ్యక్తి నర్రా శ్రీనివాస్‌రావు గ్రామం శాలిపేట మండలం శంకరంపేట (ఆర్) మెదక్ జిల్లా వాసిగా గుర్తించగా ఆయన సిఎంఎస్ లో ఏటిఎం కస్టోడియన్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ఎక్కడికి తీసుకెళ్తున్నావని ప్రశ్నించగా ఈ డబ్బులు ఏటిఎం లో వేయడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారన్నారు. ఈ డబ్బులకు సంబందించిన ఎటువంటి దృవపత్రాలు, డాక్యుమెంట్ లు లేనందున ఈ డబ్బులను డినామినేషన్ చేసి సీజ్ చేసినట్లు సిఐ షేక్ లాల్ మధార్ తెలిపారు. ఇందుకు సంబందించిన ఏటిఎం అధికారులకు సిఐ షేక్ లాల్ మదార్ ఫోన్ లో సంప్రదించిగా ఎటువంటి స్పందన లేకుండా పోయింది. దీంతో ఇట్టి డబ్బులు 74 లక్షల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు నిఘా వేయగా ఈ పెద్దమొత్తంలో 74 లక్షలు పట్టుబడినందున ఈ డబ్బుల సీజ్ చేయడం జరిగిందని ఈ సమాచారాన్ని సంబందిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి తెలియజేసినట్లు సిఐషేక్ లాల్ మధార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్, నర్సాపూర్ ఎస్ఐ శివకుమార్, చిలిపి చెడ్ ఎస్ఐ షేక్ మహబూబ్ , పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి-అభివృద్ధి ఫలాలు అందిస్తా

### -ఎన్నికల ఆశీర్వాద సభలో బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త** రానున్న శాసన సభ ఎన్నికల్లో తనకు ఆశీర్వదించి శాసన సభ తలుపులు తట్టేలా మరో మారు అవకాశం కల్పిస్తే ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలను అందిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని శడేఘట్ట తండా, సిద్దాపూర్ తండా, గొటిగార్‌పల్లి, పర్శపల్లి, బడంపేట, కొత్తూర్, ఖానాపూర్ గ్రామాల్లో ఎన్నికల ఆశీర్వద సభలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అభ్యర్థి మాణిక్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో కొనసాగిన అభివృద్ధికి మరో మారు అవకాశం ఇవ్వాల్సి అవసరం ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను అందుకున్నారన్నారు. మూడో మారు అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలపై వివరించారు. కోహీర్ మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను మరో మారు ఎమ్మెల్యేగా గెలవగానే పూర్తి చేయిస్తానన్నారు. భారత దేశంలోని మరే రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేసి చూపించారని గుర్తు చేశారు. సమావేశంలో ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, ఆత్మ కమిటి చైర్మన్ ఎస్ పెంటారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు ప్రవంఇ అరవింద్‌రెడ్డి, మచ్చేందర్, సిడిసి చైర్మన్ ఉమా కాంత్ పాటిల్, నాయకులు నర్సింలు యాదవ్, రామకృష్ణారెడ్డి, వెంకటేశం, గోవర్ధన్‌రెడ్డి, బంటు రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.


పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**హుస్నాబాద్, అక్టోబరు19, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టతో పాటు ఆరెపల్లిలోని బతుకమ్మ చెరువు కట్టపై జరుగుతున్న బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను గురువారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే 22వ తేదీన బతుకమ్మ, 23న జరిగే దసర పండగ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలంతా సంతోషంగా పండగ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పున్న లావణ్యసది, బొల్లి కల్పనశ్రీనివాస్, మ్యాదరబోయిన వేణుయాదవ్, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, యండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి ఆసుపత్రిపై డిప్యూటీ డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు

**హుస్నాబాద్, అక్టోబరు19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని విజయలక్ష్మి ఆసుపత్రి, ల్యాప్రోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు గర్భం ఉన్నప్పటికి నీకు గర్భం లేదని తప్పుడు సమాచారం అందించిన తీరుపై డాక్టర్ విజయలక్ష్మి పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల ఆ ఆసుపత్రిలో గర్భనిర్ధారణ పరీక్షలు చేయించుకున్న బాదితురాలు భర్త శంకర్ తన బార్యతో కలసి డిప్యూటి డిఎంహెచ్‌వో కస్తూరి సౌమ్యకు గురువారం రోజున ఫిర్యాదు చేసి ఫిర్యాదు చేసిన కాపీని ప్రభాతవార్తకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భం లేదని చెప్పి ఆసుపత్రికి తీసుకెల్లిన తన భార్యకు అల్సర్, గ్యాస్ ప్రాబ్లం వల్ల అలా అనిపిస్తుందని చెప్పి ఇచ్చిన మాత్రలను వేసుకుంటే మందులు పడకపోవడంతో తల తిరగడం, వాంతులు అవుతుండడంతో మళ్లీ 20 రోజులకు అదే అసుపత్రికి వెళ్లి విషయం చెప్తే తనకు ముందు పరీక్షలు చేసినప్పుడు గర్భం గుర్తించలేక పోయానని, 20 రోజుల తర్వాత చేసిన పరీక్షలో మూడు నెలలు దాటిన గర్భం ఉందని చెప్పడంతో బాదితురాలిని తన భర్త హుస్నాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తేగర్భం ఉన్నట్లు గైనకాలజీ డాక్టర్ సైతం గుర్తించిన నేపథ్యంలో తనకు డాక్టర్ విజయలక్ష్మి వల్ల జరిగిన అన్యాయం విషయంపై సమగ్ర విచారణ జరిపి ఆ ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తనకు న్యాయం జరగకుంటే జిల్లా కలెక్టర్, మంత్రి హరీష్‌రావులకు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

**హుస్నాబాద్, అక్టోబరు19, ప్రభాతవార్త :** ఈనెల 28 నుండి 30 తేదీల వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రోజున ఈ మహాసభలకు సంబందించిన వాల్ పోస్టర్‌ను అక్కన్నపేట మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు రణధీర్, నాయకులు అశోక్, అజయ్, రమేష్, సాయిరాం, నరేంద్ర, రాజేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ళబండలో సతీష్‌కుమార్‌కు నిరసన సెగ


ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

**అక్కన్నపేట, అక్టోబరు. 19. ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు నాంది పలికేలా ముందుకు సాగుతున్న హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్‌కుమార్‌కు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచినీళ్ళబండ గ్రామానికి చేరుకోగా అక్కడి ప్రజలనుండి నిరసన సెగను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నిరసన సెగకు కారణం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పథకాల గురించి కాకుండా గ్రామస్థులు తమ గ్రామం గురించి కోరుకున్న కోరికను తీర్చలేదనే అక్కసుతో ఆయనను నిలదీసి ప్రశ్నించారు. ఈ కోరిక విషయానికొస్తే గ్రామంలో బొడ్రాయికి డబ్బులు ఇస్తానని మాట ఇచ్చాడని కానీ దీనికి సంబంధించిన డబ్బులను ఇవ్వకపోవడం గ్రామస్థులకు కోపం తెప్పించింది. అనంతరం గ్రామంలోని పెద్దమనుషులు ప్రజలకు నచ్చజెప్పడంతో సతీష్‌కుమార్ ప్రచారాన్ని యధావిధిగా కొనసాగింది.

## అక్కన్నపేటలో రూ.లక్షా90వేలనగదు సీజ్


నగదు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

**అక్కన్నపేట, అక్టోబరు19, ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల అక్కన్నపేట మండల శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద గురువారం రోజున జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన కర్రె నర్సయ్య అనే వ్యక్తి నుండి రూ లక్ష90వేల పైకంను అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ తన సిబ్బందితో కలసి స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి డబ్బులకు సంబంధించి తమవెంట ఎలాంటి రుజువులు వెంట తీసుకురాకపోవడంతో డబ్బులను సీజ్ చేసినట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు.

## బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, అక్టోబరు19, ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వినియోగదారులు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ హుస్నాబాద్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ స్వాతి అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో తమ ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై ఎఫ్‌డిఎల్‌సి సమావేశాన్ని కళాబృధంతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు బ్యాంక్ సేవలపై పాతలు పాడడంతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బ్యాంకు సేవలు, రుణాలులాంటి వివరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

### భారత మార్కెట్లోకి ఏసర్

ప్రముఖ సాంకేతిక పరిష్కారాలకు ప్రసిద్ధి చెందిప్రపంచ వ్యాపంగా గుర్తింపు పొందిన ఏసర్ బ్రాండ్ తాజాగా వెస్టిస్ హైదరాబాద్‌లో ప్రకటించిన ధరతో ఏసర్ మువీ 125 4జీతో ఇండియా ఇ-స్కూటర్ మార్కెట్లోకి ప్రవేశించనుంది. ఇది భారతదేశంలోని ఎలక్ట్రిక్ వాహనవిభాగంలో ఏసర్ బ్రాండ్ గణనీయమైన పురోగతినిసూచిస్తుంది.

## దుబ్బాక ప్రజలు మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే రఘునందన్‌రావు


దప్పు కొడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్, అక్టోబర్19 ప్రభాతవార్త :** దుబ్బాక ఎమ్మెల్యేగా తనని మరోసారి ఎమ్మెల్యేగా ఆశ్వీరదించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్, ముంగాజిపల్లి, అంకిరె డ్డిపల్లి, వీరానగర్ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రుణ మాఫీ చేస్తానని సగం మంది రైతులకు కూడ రుణ మాఫి చేయాలేదని అన్నారు. దళితులందరికి దళిత బంధు, బీసీలకు బీసి బంధు, ఇళ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసిఆర్ అధికారంలోకి రాగానే తన ఇంట్లో వారందరికి ఉద్యోగాలు ఇచ్చాడు కాని, చదువుకున్న విద్యార్థులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు సమస్యలు ఉన్నాయని చెప్పాగానే పార్టీలకు సం బంధం లేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేసానని అన్నారు. ముంగాజిపల్లిలో బతుకమ్మ పండుగా వస్తే తమ గ్రామ చెరువులో చీకట్లో బతుకమ్మలు వేయలంటే మహిళలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ తెలుపగానే 12 విద్యుత్ స్థంభాలతో పాటు విద్యుత్ దీపాలను అందజేసామన్నారు. గత ఉప ఉన్నికల్లో తనని దుబ్బాక ప్రజలు గెలిపిస్తే రెండున్నర ఎళ్లల్లో తన నిధులతో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించానని అన్నారు. ఉద్యోగాల కోసం విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసామన్నారు. దుబ్బాకలో జాబ్ మేళా నిర్వహించి చదువుకున్న విద్యార్థులకుఉద్యోగాలు ఇప్పించానని అన్నారు. అలాగే అసెంబ్లీలో దుబ్బాక నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించానని అన్నారు. ఆనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, ఎన్నికల ప్రచార కార్యదర్శి రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి రాంచంద్రం, మన్నె ఆంజనేయులు, మాజి వైస్ ఎంపీపీ తలారి నర్సింలు, సత్యపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజాగౌడ్, నీలస్వామి, ఉప సర్పంచ్ తూర్పు లక్ష్మణ్, క్రిష్ణ, ఉప్పరి రాజు, స్వామి, నర్సింలు, వెంకట్‌గౌడ్ రాజుగౌడ్, సుకేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్న టేకు దుంగలు

## లక్ష 20 వేల రూపాయల విలువ చేసే టేకు దుంగల పట్టివేత

**పెద్దశంకరంపేట, అక్టోబర్19 ప్రభాతవార్త:** పాపన్నపేట మండల పరిధిలోని అబులాపూర్ గ్రామంలోని చాలలి నర్సయ్య తన పొలం వద్ద పర్మిషన్ లేకుండా దాదాపు లక్ష 20 వేల రూపాయల విలు వేసే 20 టేకు దుంగలను గురువారం సాయంత్రం పట్టుకున్నట్లు డిప్యూటీ రేంజ్ అటవీ శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. చాకలి నర్సయ్య తన పొలం వద్ద పర్మిషన్ లేకుండా 20 టేకు దుంగలు నరికి తన ఇంటికి తరలిస్తున్న క్రమంలో గ్రామస్థులు సమాచారం అందించడంతో అటవీ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి 20 టేకు దుంగలను స్వాధీనం చేసుకుని పెద్దశంకరంపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన వివరించారు. ఫారెస్ట్ బీట్ అధికారులు ప్రవీణ్, రమేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం.. మానసిక ఉల్లాసం


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్19 ప్రభాతవార్త:** క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని బీఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, కొనాపూర్ సర్పంచి రమేష్, రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, ఉప సర్పంచి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాగయ్యలు అన్నారు. గురువారం కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో కబడ్డీ సీజన్ 2 పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, మోత్కు మల్లేశంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనాపూర్ సంతోష్‌రావు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్‌రావు, మల్లేశంలు మాట్లాడుతూ గ్రామ సర్పంచి రమేష్, ఉప సర్పంచి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భాగయ్యల సౌజన్యంతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విజేత జట్టుకు రూ.10 వేల నగదు, ద్వితీయ విజేత జట్టుకు రూ.7 వేల 500 నగదు, తృతీయ విజేత జట్టుకు 5 వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**సంగాయిపేటలో...** కొల్చారం మండలం సంగాయిపేటలో నిర్వహిస్తున్న సంగాయిపేట ప్రీమియర్ లీగ్‌లో రాష్ట్ర బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి పాల్గొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, సంగాయిపేట శక్తి కేంద్రం ఇంచార్జి తుంగని యేసురాజు, గ్రామ బూత్ అధ్యక్షులు నవీన్, నందు, సంగాయిపేట గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సర్వేయర్ రియల్ వ్యాపారుల ఏజెంట్
## గీత,నాగమణి


బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న పేద మహిళలు

**మెదక్ అర్బన్, అక్టోబర్19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం మెదక్‌లోని హమాలీ కాలనీ భగత్‌సింగ్ నగర్‌లో ఈ నెల 9వ తేదీన పేదల గుడిసెలపై దాడి చేసి కూల్చివేసిన గుడిసెల వద్ద గురువారం పేద మహిళలు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గీత, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నాగమణిలు మాట్లాడుతూ పేదల గుడిసెలు కూల్చడం దారుణమన్నారు. మున్సిపల్ సర్వేయర్, కమీషనర్‌లు రియల్ వ్యాపారులకు ఏజెంట్లుగా మారారని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ వెంచర్లు వేస్తున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు పేదలు హమాలీ కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారిపై దౌర్జన్యానికి పాల్పడి గుడిసెలు కూల్చారని అన్నారు. 1992, 2006లలో పట్టాలు ఇచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వాలు పొజిషన్ చూపకుంగా కాలయాపన చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ వ్యాపారులతో కు మ్మక్కై పేదలపై దాడి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ లేఅవుట్ ప్రకారం, చట్టాల ప్రకారం పొజిషన్ చూపించి పట్టాలు ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వాలన్నారు. పట్టాలు లేని వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చే వరకు భూమిని వదిలేది లేదని, ప్రాణాలు పోయినా ఇక్కడే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రామవ్వ, కమల, యాదమ్మ, అంజమ్మ, రాజమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మహిళ మృతి

**మిరుదొడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** చెరువు మెట్లపై బట్టలు ఉతుకుతూ ప్రమావదవశాత్తు కాలు జారీ నీటిలో పడి మహిళ మృతి చెందిన సంఘటన భూంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోనిఇ చిన్ననిజాంపేటలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి చిన్ననిజాంపేటకు చెందిన షేర్ల కనకవ్వ(45) బీడీలు చేస్తూ గత కొద్ది రోజులుగా భర్త కనకయ్యకు దూరంగా ఉంటూ అమ్మగారి గ్రామం చిన్ననిజాంపేటలో ఉంటుంది. బుధవారం అదే గ్రామంలోని చాకలివానికుంటలో చెరువు మెట్లపై బట్టలు ఉతుకుతూ కనిపించిందని స్థానికులు తెలిపారు. గురువారం కనకవ్వ శవమై తేలడంతో స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.


కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

## ప్రజాక్షేత్రంలో పద్మ ఓటమి తప్పదు : మైనంపల్లి రోహిత్

**హవేలీ ఘణపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేండ్లు సమయం ఇచ్చినా... మెదక్‌నియోజక వర్గంకు ఒరగబెట్టింది ఏమి లేదని, నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎకరం నుండి వేల ఎకరాలకు ఎలా అభివృద్ధి చెందారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆరోపించారు. గురువారం ఆయన సమక్షంలో హవేలి ఘణపూర్ మండలం నాగ్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మెన్ టి. మాణిక్యం, వారి కుమారుడు సంపత్‌లు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కురుక్షేత్రంలో పద్మాదేవేందర్‌రెడ్డికి ఓటమి కావడం ఖాయం అని అన్నారు. నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం....:

మెదక్ నియోజకవర్గంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మెదక్ పట్టణం పిల్లికోట్టాల్ సమీపంలో గురువారం ఎంఎస్ఎస్ఓ చైర్మెన్ డా. మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. హైటెక్ పంతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి దేనిలో ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్, యువ న్యాయవాది జీవన్‌రావు, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, అహ్మద్, తాహేర్‌లతో పాటు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి కిసాన్ నేత సిద్దరాములు


బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బిజెపి నేత

**రామాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ఈరోజు రామాయంపేట భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బీజేపీ పార్టీ కిసాన్ సెల్ రామాయంపేట పట్టణ అధ్యక్షులు బైరం సిద్దరాములు భరత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి దేవేందర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసి మాజీ చైర్మెన్ సరాఫ యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు, కౌన్సిలర్ దేమె యాదగిరి, నాయకుల కొండల్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలను దర్శించి పూజలు చేసిన ఎమ్మెల్యే


రామాయంపేట పట్టణంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**రామాయంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో గురువారం నాడు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి స్కూటీ నడిపించారు. ఈసందర్భంగా ఆమె దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాయంపేటలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఉన్న మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడారు. శ్రీ మల్లికార్జున దుర్గా నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దేవినవరాత్రి ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పట్టణ పార్టీ అధ్యక్షులు గజవాడ నాగరాజు, కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు ఐరేని బాలుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల రాములు, కన్నాపురం కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ఆమె బతుకమ్మ ఆడారు.

## బిఆర్ఎస్‌కు రాం రాం బిజెపిలో చేరిక

**మిరుదొడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** భూంపల్లి అక్బర్‌పేట మండల పరిధి లోని రు ద్రారం గ్రామ ముదిరాజ్ సం ఘం పెద్దలు బిఆర్ఎస్‌కు మూకు మ్మడిగా రాజీనామాలు చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం ఉమ్మడి అధ్యక్షులు బోయిని రామస్వామి, రు ద్రారం ముదిరాజ్ సంఘం ఉమ్మడి సంఘం ఉపాధ్యక్షులు దీంపల్లి కనకయ్య, పిట్ల బాలరాజు, శేరి సత్త య్యలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో గురువారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాషాయపు కండు వాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావుతోనే రుద్రారం గ్రామ అభివృద్ధి చెందిందని తెలిపారు. బిఆర్ఎస్‌కు రెండు మార్లు అవకాశం ఇచ్చిన లాభం లేదన్నారు.


బిజెపి తీర్థం పుచ్చుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు


దుర్గా మాతను దర్శించుకుంటున్న కాట సుధ

## దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న కాట సుధ

**అమీన్‌పూర్, అక్టోబర్19 ప్రభాతవార్త:** దేవి నవరాత్రుల సందర్భంగా అమీన్‌పూర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధ శ్రీనివాస్‌గౌడ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి కృప కటాక్షం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్ పద్మావతి గోపి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, ప్రసాద్‌రావు, పాండురంగారావు, గోపి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను అందరు సంతోషంగా జరుపుకోవాలి

**కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త** ఇతరులకు సహాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో దాదాపు 100 మందికి బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో కొంత ఇతరుకు సహాయం చేయాలని ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కొంత మందికి పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేస్తున్నమని తెలిపారు. పండుగలకు అందరు కొత్త బట్టలు వేసుకొని సంతోషంగా పండుగలను జరుపుకోవాలని కోరారు.

## సీఎం కేసీఆర్ సమావేశానికి హాజరు కావాలి

**కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20న నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు. సమావేశం తూం కుంట పరిధిలోని అంతాయపల్లి ఎస్ఎన్ఆర్ పుష్ప పంక్షన్ హాల్ (దొంగల మైసమ్మ నుండి కీసరకు వెళ్లే రోడ్డులోని) ఉదయం 9.30 గంటలకు సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి కొండపాక మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎన్నికల సందర భంగా తీసుకోవాల్సిన చర్యలు కేసీఆర్ నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## అమ్మ వారికి ఘనంగా చండీ హోమం


చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త** కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. అదే విధంగా వెలికట్ట మధిర అరెపల్లిలో దేవి శరన్నవరాత్రులల్లో భాగంగా అరెపల్లి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ అమ్మ వారి ప్రతిష్ఠాపన నుండి 9 రోజుల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బూర్గుల సురేందర్‌రావు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చాకలి మంగి సిద్దవ్వ అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబసభ్యులకు తక్షణ అవసరాల కోసం రూ. 5వేల సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు బేతి నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చెక్కలి రాములు, యాదగిరి, మేకల శ్రీనివాస్, బాయికాడి వెంకటేష్, ఎల్లం, పెంటయ్యలు ఉన్నారు.

## రిటైర్డు ఉద్యోగులు కెసిఆర్‌కు మద్దతు


ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌కు తీర్మాణ పత్రం అందజేస్తున్న రిటైర్డు ఉద్యోగులు

**గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి సిఎం కెసిఆర్ పోటీ చేస్తున్న సందర్భంగా గురువారం రిటైర్డు ఉద్యోగుల సంఘం ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలకు తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్‌ను గెలిపించడమే లక్ష్యంగా అందరు పనిచేయాలని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కెసిఆర్‌కు లక్షకు పైగా మెజార్టీతో విజయాన్ని అందించేందుకు కృతనిశ్చయంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డు సిబ్బందికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందని, రిటైర్డు ఉద్యోగులకు ప్రత్యేక భవనం నిర్మించి అప్పగించడం పట్ల రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**మిరుదొడ్డి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు వ్యవసాయ పొలంలో తెగిపోయిన విద్యుత్ వైర్ తగిలి విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంకు చెందిన సత్తు బాల్‌రెడ్డి(50) అనే రైతు తన వ్యవసాయ పొలంలో తిరుగుతుండగా కింద పడిన విద్యుత్ వైరు తగిలి విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

**కొల్చారం, అక్టోబర్19 ప్రభాతవార్త:** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం సాయంత్రం కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, భక్తుల పెద్దఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.


బిజెపిలో చేరిన నాయకులు, మహిళల దృశ్యం

## టిఆర్ఎస్ నుంచి బిజెపిలోకి చేరిక

**కౌడిపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** కౌడిపల్లి మండలం పీర్యాతండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది బిజెపి రాష్ట్ర నాయకుడు రఘువీ రారెడ్డి, వెల్మకన్న సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, పీర్యా తండా సర్పంచ్ లక్ష్మణ్‌ల సమక్షంలో వార్డు మెంబర్లు అనిత, లక్ష్మీ, శోభ కుమార్, మరి యు పీర్యాతండా గ్రామ పంచాయతీ లక్పతి, చెన్య, ఇట్య, శంకర్, జయ రామ్, చంద్య, అనిల్, మోహన్, అనిత, గౌరీ, మంజుల,జంకు,శివాని, సాలి, కమ్లి, అరుణ, శాంతి, బాబు, బన్సిలాల్‌లతోపాటు 50 మంది బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి, కొల్చారం, చిలిపిచెడ్, మండ లాల అధ్యక్షులు రాకేష్, దయాకర్‌గౌడ్, దశరథ్, ఒబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎల్లం, సర్పంచ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ చందర్, కుమార్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నర్సింలు, బుజిరంపేట్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి మధు, వెంకటపూర్ బూత్ అధ్యక్షుడు బాల్‌సెట్టి, సీనియర్ రమేష్, ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు తోంద్రు మల్లేష్, బుజిరం పేట్ బూత్ అధ్యక్షుడు ప్రభు,సుభాష్, సంతోష్, అనిల తదితరులు పాల్గొన్నారు.

## బొడ్మట్‌పల్లిలో ఘనంగా దేవిశరన్నవరాత్రులు


అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

**టేక్మాల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ఘనంగా దేవిశరన్నవరాత్రులు జరగుతున్నాయి. బొడ్మట్‌పల్లిలో గురువారం అమ్మవారు మహాచండీ ఆవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలధరణలో హర్షవర్ధన్, వినయ్‌కుమార్, గణేష్, కంకర రాజు, గడ్డం గోపాల్, కసాల చరణ్, ముద్దపూరం శివకుమార్, భవాని ప్రశాంత్,గడ్డం ప్రశాంత్, భక్తులు ఈశ్వరప్ప, రాజేశ్వర్‌గౌడ్, మహేష్‌రెడ్డి. అంజయ్యలున్నారు.

## దుర్గామాత వద్ద ఘనంగా కుంకుమార్చన


శీలం కోట దుర్గామాదేవి వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**అల్లాదుర్గం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అల్లాదుర్గం శీలాంకోట దుర్గామా దేవి వద్ద గురువారం నాడు స్థానిక మహిళలు కుంకుమార్చన, సుహాసిన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు దుర్గామా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్ విజయం తథ్యం : పాండు నాయక్


విలేఖరులతో మాట్లాడుతున్న సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్

**సదాశివపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి శాసన సభ నుంచి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ విజయం తథ్యమని సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్ అన్నారు. చింత ప్రభాకర్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పాండు నాయక్ తన అనుచరులతో కలిసి మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లోని తుల్జా భవాని ఆలయానికి పాదయాత్రగా వెళుతున్న విషయం పాఠకులకు విధితమే. పాదయాత్రలోదేవయ్య,వినోద్, నవీన్‌లు ఉన్నారు. పాదయాత్రీకులకు పార్టీ ప్రధాన కార్యదర్శి అరిఫోద్దిన్ 10వేల రూపాయలను దారి ఖర్చుల కొరకు అందచేశారు. తుల్జాపూర్‌కు చేరుకున్నాక ఆలయంలో చింత ప్రభాకర్ గెలిచేలా దీవించాలని వేడుకోనున్నట్లు వివరించారు.

## శ్రీ మహాలక్ష్మిగా నల్లపోచమ్మ దర్శనం

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ అమ్మవారు శ్రీ దేవి నవరాత్రులను పురస్కరించుకుని గురువారం శ్రీ మహాలక్ష్మిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్‌లు తగు సౌకర్యాలు కల్పించారు.

## చెప్పుల దుకాణం దగ్ధం.. రూ.6లక్షల ఆస్థి నష్టం


దగ్ధమైన చెప్పుల దుకాణాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

**నాగల్‌గిద్ద, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో గ్రామానికి చెందిన రాజ్ హైమద్‌కు చెందిన చెప్పుల దుకాణం (ఫూట్‌వేర్) దగ్దమైంది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ షబానబీ, గ్రామ సర్పంచన సంజీవరెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దుకాణంలో అమ్మకానికి సిద్దంగా ఉన్న సమాగ్రి పూర్తిగా దగ్దం కావడంఒ 6లక్షల రూపాయల వరకు ఆస్థి నష్టం వాటిల్లినట్లు దుకాణం నిర్వహకులు పేర్కొన్నారు. బాధితుడిన ఆదుకోవాలని గ్రమ సర్పంచ్ సంజీవరెడ్డి ప్రభుత్వానికి వినతి చేశారు.

### ఇబైక్‌గో సహకారంతో మార్కెట్లోకివిల్

పర్సనల్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్‌విల్ భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ స్టార్టప్ అయిన ఇబైక్‌గో సహకారంతో మార్కెట్లోకి ప్రవేశించింది. అవగాహన ఒప్పందం ద్వారా ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా వెస్టిన్ హైదరాబాద్‌లో జరిగన కార్యక్రమంలో ఇబైక్‌గో ,డబ్ల్యుహెచ్‌ఐఎల్‌ఎల్‌సీ నియన్ ప్రతినిధులు లాంభనంగా ప్రకటించారు.

# ఎంపిడిఓ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ నిర్వాకం

## పంచాయతీ కార్యదర్శి పాస్‌వర్డ్ తస్కరించి అక్రమంగా ఇంటి నెంబర్ కేటాయింపు

**హత్నూర అక్టోబరు 19,ప్రభాతవార్త:** పంచాయతీ కార్యదర్శి లాగిన్, పాస్‌వర్డ్‌ను తస్కరించి, అక్రమ పద్ధతిలో ఇంటినెంబరును కేటాయించిన హత్నూర మండలం పరిషత్ కార్యాలయంలో పనిచేసి కంప్యూటర్ ఆపరేటర్ చేతివాటం ఇది.కంప్యూటర్ ఆపరేటర్ ఇంతగా చెలిరేగిపోవడానికి సంబందిత అధికారుల ప్రోత్సాహమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు హత్నూర మండలం మేజర్ గ్రామపంచాయతీలోని ఒక ఇంటినెంబర్‌ను కేటాయించడానికి పంచాయతీ కార్యదర్శికే అధికారం ఉంది. కాని హత్నూర మండల ప్రజా పరిషత్ కార్యాలయం(ఎంపిడిఓ)లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దౌల్తాబాద్‌లోని స్థలానికి ఇంటి నెంబర్ కేటాయించడానికి కొంత మొత్తం ఇస్తే చేస్తానని ఒప్పుకొని, దౌల్తాబాద్ పంచాయతీ కార్యాదర్శి లాగిన్, పాస్‌వర్డ్‌ను తస్కరించి, సదరు వ్యక్తికి చెందిన స్థలంకు సంగమేశ్వర్ ఇంటి నెంబర్‌ను కెటియించాడు. ఈవిషయం తెలుసుకున్న దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి హత్నూర పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 13న పిర్యాదు చేశారు. పోలీసులు సంగమేశ్వర్ పిలిపించి విచారణ చేయగా, పంచాయతీ కార్యదర్శి పాస్‌వర్డ్‌ను తస్కరించి అక్రమ మద్దతిలో ఇంటి నెంబర్ కెటాయిం చానని, ఇక ముందు ఇలాంటి తప్పుచేయనని ఒప్పు కోవడంతో తప్పు సంగమేశ్వర్‌చేశాడని నిర్ధారణ అయింది. కంప్యూటర్ ఆపరేటర్ సంగమేశ్వర్‌పై పలుసార్లు అవినీతి ఆరోపణలు వచ్చాయని, అధికారులు పట్టించు కోకపోవడంతో వ్యవహారం ఇంతవరకు వచ్చిందని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు.


హత్నూర ఎంపిడిఓ కార్యాలయం

ఈ విషయమై దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్‌ను వివరణ కోరగా పాస్‌వర్డ్‌ను తస్కరించి, ఇంటి నెంబర్ కెటాయించిన వాట వాస్తవమేనని ఇందుకు సంబందించి, పోలీసులకు పిర్యాదుచేయగా,ఆ వ్యక్తి తప్పును ఒప్పుకున్న మాటవాస్తవమేనని, ఇక ముందు తప్పుచేయనని,బతిమిలాడటంతో పిర్యాదును ఉపసంహరించుకున్నని అన్నారు. ఆపరేటర్ కెటాయించిన ఇంటి నెంబర్‌ను రద్దుచేస్తూ న్నామని అన్నారు. ఎంపిఓ సువర్ణ మాట్లాడుతు అక్రమ మద్దతిలో ఇంటి నెంబర్ కెటాయించిన విషయం తనదృష్టికి వచ్చిందని, ఈవిషయం డిఎల్పీఓ దృష్టికి తెసుకెళ్ళి తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎంపిడిఓ శారదాదేవి మాట్లాడుతూ ఈవిషయం తనదృష్టికి రాలేదని అన్నారు. డీఎల్పీఓ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. హత్నూర ఎస్ఐ సుభాష్‌ను వివరణ కోరగా దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్, ఆపరేటర్ సంగమేశ్వర్‌పై పిర్యాదు ఇచ్చాడని, తర్వాత తన పిర్యాదుపై యక్షన్ తీసుకోవద్దని లేటర్ రాసిఇచ్చాడని అన్నారు. అందుకే తదుపరి చర్యలు తీసుకోలేదని అన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ సంగమేశ్వర్ వివరణ ఇస్తూ, దౌల్తాబాద్ పంచాయతీ కార్యాదర్శి వాస్‌వర్డ్‌ను ఉపయోగించి అక్రమ పద్దతిలో ఇంటి నెంబర్ కెటాయించిన వాట వాస్తవమేనని.కాని డబ్బులు తీసుకోలేదని అన్నాడు.


సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్

## పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### -నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్

**రామచంద్రాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జండా రెపరెపలాడటం తథ్యమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి నియోజకవర్గంలోని రామచంద్రాపురం పట్టణం సండే మార్కెట్ వద్ద ఈశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులను ఎమ్మెల్యే అనేక ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. ఎంఎంటీఎస్ రైలు విస్తరణలో గూడు కోల్పోయిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే బీహెచ్ఈఎల్, ఓడిఎఫ్, బిడిఎల్ లాంటి పరిశ్రమలు వచ్చాయని, బిఆర్ఎస్ హయంలో ఏం వచ్చాయని ప్రశ్నించారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కారన్నారు. రామచంద్రాపురం పరిధిలో రెండు జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నా ఒక జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూడా బిఆర్ఎస్ ఏర్పాటు చేయలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రామచంద్రాపురంలో జీహెచ్ఎంసి కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలు, సౌకర్యాలపై వివరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, 111 డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు మాఫీన్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా కన్వీనర్ వాజీద్, కెఎస్ జి యువజేన సభ్యులు పాల్గొన్నారు.

## గూడెం మహిపాల్‌రెడ్డికి సగర (ఉప్పరి) సంఘం మద్దతు


గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతు పలుకుతున్న సగర సంఘం బాధ్యులు

**రామచంద్రాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికలో పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నట్లు సగర (ఉప్పరి) సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. గురువారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం బాధ్యులు మహిపాల్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పాలన చేస్తున్న గూడెం మహిపాల్‌రెడ్డికి మరో మారు అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని సంఘం బాధ్యులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఉప్పరి సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని భరోసా చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతుంటే ప్రతిపక్ష పార్టీలు ఇంకా అభ్యర్థులనే ప్రకటించలేదని, నోటుకు ఓటు వలె సీట్లను అమ్ముకుంటున్నారని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్పోరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్, పృథ్వీరాజ్, కుమార్ గౌడ్, సంఘం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్రకులాల ఆధిపత్యంపై.. ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం

### డీఎస్‌పీ దుబ్బాక నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేములవెంకట ప్రసన్న


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్న

**దుబ్బాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** 10శాతం లేని అగ్రకులాల ఆధిపత్యంపై అణగారిన వర్గాల ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం జరుగుతుందని డీఎస్‌పీ దుబ్బాక నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేములవెంకట ప్రసన్న అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10శాతం లేని అగ్రకులాల రాజ్యంపై 90 శాతం ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టిల రాజకీయ ఎన్నికల యుద్ధం ప్రారంభమవుతుందన్నారు. టార్చ్ లైటి గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వధించాలని కోరారు.జిల్లా నాయకురాలు మంద జ్యోతి, నాయకులు అనిల్, చందు, కనకరాజు, లక్ష్మణ్, యాదగిరి, నంధు, ప్రశాంత్, కరుణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిర్గాపూర్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యటన

**కల్హేర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** నేడు సిర్గాపూర్ మండలంలో ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించనున్నట్లు సిర్గాపూర్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు పి.సంజీవరావు పాటిల్ అన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు గోసాయిపల్లి, 9.30 గంటలకు సంగం, 10గంటలకు చీమల్‌పాడ్, 10.30 గంటలకు గౌడ్‌గామ్, ఉదయం 11 గంటలకు కిషన్‌నాయక్ తండాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి

## అభివృద్ధికి ఆశీర్వాదం పలకండి : బిఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి

**మనూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని నారాయణఖేడ్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కమలాపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరం ఆవరణలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి చేరుకున్న భూపాల్‌రెడ్డిని గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించిన ఘనట బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించేందుకు మరో మారు బిఆర్ఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటి డైరెక్టర్ మారుతి, ఎంపిపి కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, బిఆర్ఎస్ నాయకులు నాగేందర్, సర్పంచ్ యంరావు, నాయకులు విఠల్‌రావు, అమృతరావు, సంజీవ్‌రావు, బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి : చైర్మన్ నరోత్తం


గొటిగార్‌పల్లి సభలో మాట్లాడుతున్న ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ది బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం అన్నారు. గురువారం కోహీర్ మండలంలోని గొటిగార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ఆశీర్వద సభలో పాల్గొన్న నరోత్తం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 9 సంవత్సరాలలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన అభివృద్దిని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాలను అందుకున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు స్థానిన నేతలు లేరా అని ప్రశ్నించారు. స్థానికేతరులు మనకు అవసరమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, బ్రేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ యం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటల్, మాజీ చైర్మన్ గుండప్ప, సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి, నాయకులు రామక్రిష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సింలు, వెంకటేవం, యస్ తుక్కప్ప, బిక్కం సింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపే ఉంటామంటున్న ప్రజలు

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి


పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

**దుబ్బాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** అభివృద్ది వైపే ప్రజలు ఉంటారని ఎంపి, నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మండల పరిధిలో పోతారం గ్రామంలో ప్రభాకర్ రెడ్డి నివాసంలో రామక్కపేట గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు సుమారుగా 20 మందికిపైగా సభ్యులు గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్ల యాదగిరి, మండల మైనార్టీ అధ్యక్షుడు మక్బుల్ ఆలి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చెరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బలమని, సంక్షేమ పథకాలే మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెడుతుందని విశ్వసించారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రన్ని అభివృద్ధిలో పరుగులు తీస్తున్నారన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం

**ఝరాసంగం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన గురువారం మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో దక్షిణ కాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న పార్వతీ దేవి సమేత శ్రీ కేతకి సంగమేశ్వరుడి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు, ఎంఇడిఓ సుజాత, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఖేడ్ వాసులున

**నారాయణఖేడ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:** తిరుపతి, తిరుమల దేవస్థానంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అర్థం విశ్వనాథం సేట్, పాండురంగారెడ్డి బెల్లాపూర్, మోహన్‌రెడ్డి ఉట్‌పల్లి వాసులు తిరుపతి , తిరుమల దేవస్థానం నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు గత 18 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం అనవాయితీగా దసరా పండుగలో జరిగే నవరాత్సి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. అక్కడ నిర్వహించే బ్రాహ్మోత్సవాలు, నవరాత్రి ఉత్సవాల్లో , దుర్గామా త, విగ్రహాల వద్ద పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. అక్కడ రాత్రి నుంచి ఉదయం వరకు భక్తి పాటలతో నిర్వహించే భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**కొల్చారం, అక్టోబర్19 ప్రభాతవార్త:** కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ పూజా కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నాలుగవ రోజైన గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. దుర్గా భవాని మండపం ఆవరణలో కీర్తిశేషులు గాండ్ల స్వరనూప జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గాండ్ల బాలు, సంగీత గార్లచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి సుజాత రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొద్దుల రమేష్, మహంకాళి సంతోష్, ముప్పిడి కృష్ణ ,ఊరడి విజయ్ ప్రకాష్, మాసిని వెంకటేశం, గాండ్ల బాలు, అవుసుల చక్రపాణి, శ్రీకాంత్, మహేందర్, రాకేష్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

### -టిపిటిఎఫన మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీర్వీర్యం పరుస్తున్నాయని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ పిడిఎస్‌యు రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేస్తూ కార్పోరేటన పెత్తందారులకు కట్టపెడుతోందని మండిపడ్డారు. సామాన్యులకు విద్యను అందకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందన్నారు. పిడిఎస్‌యూ వ్యవస్థాపకులు జార్జిరెడ్డి చూపిన బాటలో చదువుకుంటూ చదువుకై పోరాటం చేస్తూ ప్రభుత్వాల నిర్వహిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం సురేష్, జి నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, నాయకులు అర్జున్, డివిజన్ నాయకులు ఏలియా, కోటేశ్వరరావు, పాల్‌రాజు, భాస్కర్, సంకేత్, రోహిత్, దినేష్, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌కు జైపాల్‌రెడ్డి శుభాకాంక్షలు

**జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** త్రిపుర గవర్నర్‌గా నియమితులైన ఇంద్రసేనారెడ్డిని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపా రు. హైద్రాబాద్‌లో ఇంద్రసేనారెడ్డిని జైపాల్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డికి గవర్నర్ పదవి దక్కడం అభినందనీయమన్నారు. బిజెపికి ఇంద్రసేనారెడ్డి చేసిన సేవలను కొనియాడారు.


త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జైపాల్‌రెడ్డి

## నిరుద్యోగులను నిండా ముంచిన కేసిఆర్

### -కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి చంద్రశేఖర్

**ఝరాసంగం, అక్టోబరు 19, ప్రభాతవార్త:** నిరుద్యోగులను నిండా ముంచిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు రానున్న ఎన్నికల్లో తగు రీతిలో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి కేసిఆర్ నెట్టారని దుయ్యబట్టారు. గురువారం వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంబాలపల్లి, గుంతమర్పల్లి, నర్సాపూర్, కోల్లూర్, కప్పాడ్, గంగాపూర్, తుమ్మన్‌పల్లి, కురుసంఘం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభ్యున్నతి చెందుతుందన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువసేనత 18 సంవత్సరాలు పైబడిన ప్రతి పేద విద్యార్థినికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందస్తామన్నారు. పెళ్లి కానుకగా 1లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామన్నారు. గృహలక్ష్మి పేరుతో బిఆర్ఎస్ పేదలను మోసం చేసిందని విచారం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు కేసిఆర్‌ను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. గత 9 సంత్సరాలలో 3016 పాఠశాలలను మూసేసి 18వేల మద్యం దుకాణాలను తెరిచారని విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా చంద్రశేఖర్ పార్టీ ఖండవాలు కప్పి స్వాగతం పలికారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, ఎంపిపి దేవదాస్, ఎంపిపి ఉపాధ్యక్షులు మల్లన్న పాటిల్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, మాజీ సర్పంచ్ పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ అని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారికంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. మహిళ ఉద్యోగులు రంగు రంగులతో తీర్చిదిద్దిన బతుకమ్మలను తీసుకవచ్చి బతుకమ్మ అట పాటలతో సందడి చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ దంపతులు, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు గౌరీ మాతకు పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ పండుగలో కనబడుతున్నాయన్నారు. సీపీ శ్వేత తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూతురు పద్మజ పాడిన బతుకమ్మ పాట చిన్నారుల నృత్యాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, డిపిఓ దేవికీదేవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సరోజ, వివిధశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


బతుకమ్మలను తీసుకువస్తున్న దృశ్యం